
సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం



e-paper

సంకలనం : తెలుగుదేశం పార్టీ | 03 సెప్టెంబర్ 2022 శనివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 204



## జగన్ రెడ్డీ...

# సిగ్గుంటే రాజీనామా చెయ్!





- నాయకుడిలో ఉండాల్సింది విజన్...పాయిజన్ కాదు
- ఇలాగే పాలన సాగితే రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందా?
- బాబాయిని చంపేశా... ఓటేయమని అడుగుతారా?
- పోలీసులు లేకుండా వస్తే ఎవరి సత్తా ఏమిటో తేల్చుకుందాం
- ఒకసారి వ్యవస్థను కూల్చివేసిన తర్వాత నిర్మించడం కష్టం
- వ్యవస్థలను కాపాడుకుంటే అవే మనల్ని కాపాడతాయి
- కష్టాల్లో ఉన్న ప్రజలకు నేతలు అండగా నిలవాలి
- నిత్యం ప్రజల్లో ఉండాలి... అన్నివర్గాలను స్పృశించండి
- నీలిమీడియాను దూరంపెట్టండి... మనపైనే తప్పుడు కథనాలు
- మీవల్ల కాకపోతే పోరాడే వారికి నాయకత్వం అప్పగించండి!
- టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో చంద్రబాబునాయుడు

4

## యుద్ధంచేయాల్సిందే... గెలవాల్సిందే!



5

## కఠిన నిర్ణయాలు తీసుకునే సమయం వచ్చింది

# మహాపురుషుడి మైలురాళ్లు




## కందలేరు

12 కి.మీ. ఎర్త్ డ్యామ్ ద్వారా
72 బిలియన్ క్యూబిక్ ఫీట్ల
సామర్థ్యంతో నీటిని నిలువ చేసి
నెల్లూరుకు సాగునీరు,
చెన్నైకు త్రాగునీరు,
అందించడం కోసం
"కందలేరు" రూపకల్పన చేసిన
రైతు బాంధవుడు
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## కర్షక పరిషత్...

వ్యవసాయ రంగ సమస్యల
పరిష్కారానికి అన్నగారు
ఏర్పాటు చేసిన
కర్షక పరిషత్‌కి
మొదటి ఛైర్మన్‌గా 1988
మార్చి 16న
నియమితులయ్యారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్




# పాదయాత్ర హామీ ఏమైంది జగన్ మోసపు రెడ్డి ?

తేది : 11-12-2018
స్థలం : శ్రీకాకుళం జిల్లా, బావాజీపేట
హామీ : వెలమలకు ప్రత్యేక కార్పొరేషన్

**82** 95% హామీల అమలు అంటే ఇదేనా?

## వెలమలకు ప్రత్యేక కార్పొరేషన్




**నేడు** పాదయాత్ర హామీ మాటలకే పరిమితం... వెలమలకు కార్పొరేషన్ హామీ అమలుకాలేదు. అక్రమ కేసులతో వేధింపులు

## మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

# యుద్ధంచేయాల్సిందే... గెలవాల్సిందే!

- ధర్మపోరాటంలో రాజీ ప్రసక్తి లేదు
- కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు అండగా నిలవండి
- పోరాటపటిమ మాటల్లో కాదు... చేతల్లో చూపండి
- విస్తృతస్థాయి సమావేశంలో చంద్రబాబునాయుడు



అమరావతి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సాగిస్తున్న అరాచకపాలనపై కార్యకర్త నుంచి నియోజక వర్గ ఇన్ ఛార్జి వరకు అందరూ యుద్ధం చేయాల్సిందే... గెలవాల్సిందే... మనం సాగిస్తున్న ధర్మపోరాటానికి మరో ప్రత్యామ్నాయం లేదని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు స్పష్టంచేశారు. తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో చంద్రబాబునాయుడు కేడర్‌కు దిశానిర్దేశం చేశారు. నాయకులు మాటలతో సరిపెట్టడం కాదు... చేతల్లో పోరాట పటిమ చూపాలని అన్నారు. ఒక చిన్న కార్యకర్తను అరెస్టు చేసినా బయటకు తీసుకువచ్చేవరకు పోరాడుతున్నా. సోషల్ మీడియాలో పోస్టుపెట్టిన కేసును కూడా స్వయంగా మానిటర్ చేస్తున్నా. కేడర్‌లో మనోస్థైర్యం కలిగించడానికి ఇంకా చేయాల్సింది చాలా ఉందని చెప్పారు. నాయకులు నిర్లక్ష్యాన్ని వీడి అరెస్టయిన కార్యకర్తల వద్దకు వెళ్లండి. వారి కుటుంబసభ్యులకు ధైర్యం వస్తుంది. అవసరమైతే రోడ్డు మీదకు రండి. ప్రజలు కూడా మీకు మద్దతుగా వస్తారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడం రాజకీయనాయకులుగా మన బాధ్యత. ఎన్టీఆర్‌కు ముందు రాష్ట్రంలో ప్రత్యామ్నాయం లేదు. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం తర్వాత ప్రత్యామ్నాయం వచ్చింది. ఆ తర్వాత ప్రజల్లో మమేకమై తిరుగులేని శక్తిగా టిడిపి 40ఏళ్లుగా ప్రజాసమస్యలపై అలుపెరగని పోరు సాగిస్తోందని చెప్పారు.

మనకు చాలా బలమైన కేడర్ ఉంది. ఎంత గడ్డు పరిస్థితులు ఎదురైనా మనవారు ఎక్కడకు వెళ్లలేదు. వైసిపి రేపు అపోజిషన్‌లోకి వస్తే జగన్ రెడ్డితో సహా అందరూ పారిపోతారు. వైసిపి అధికారంలోకి వచ్చి దాదాపు మూడున్నరేళ్లయింది. ఇంకా ఎన్నాళ్లు వారు అధికారంలో ఉంటారో తెలియదు. భేషజాలు వీడి పనిచేసేవారిని ప్రోత్సహిద్దాం. రేపటినుంచి ప్రాక్టికల్‌గా ఇది అమలు కావాల్సిందేనని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.

# కఠిన నిర్ణయాలు తీసుకునే సమయం వచ్చింది

- వేచిచూసే ఓపికలేదు... పనిచేసే వారికే బాధ్యతలు
- పనిచేయని ఇన్ చార్జిలకు చంద్రబాబు వార్నింగ్



అమరావతి: పనితీరు మెరుగుపడని కొందరి నేతల విషయంలో నేను కఠిన నిర్ణయాలు తీసుకునే సమయం ఆసన్నమైందని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తీవ్ర హెచ్చరికలు చేశారు. తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ... నేను ప్రజల్లో గట్టిగా తిరుగుతున్నా, మరో వైపు కార్యకర్తలు పోరాడుతున్నారు, జగన్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజలు, క్యాడర్ లో ఆవేశం ఉంది. పార్టీ ఇన్ ఛార్జ్ హోదా ఉన్నవారు ఎందుకు జనంలోకి వెళ్లడంలేదని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. మహానాడుకు క్యాడర్ ఎలా వచ్చారో చూశాం, వైసిపి ప్రభుత్వం వచ్చి దాదాపు మూడున్నరేళ్లు పూర్తయింది, నేతలు యాక్టివ్ అవ్వాలని ఇంకా ఎదురుచూసే ఓపికలేదని స్పష్టంచేశారు. పనిచేయని నాయకుల విషయంలో ఇకపై కఠిన నిర్ణయాలు నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టంచేశారు. కొందరు నేతల పనితీరు మెరుగుపరుచుకునేందుకు సమయం కూడా ఇచ్చాం, అయినా వారు పద్ధతి మార్చుకోలేదని తెలిపారు. సభ్యత్వ బాధ్యతలు నియోజకవర్గ ఇన్ ఛార్జిదే. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకోవాలన్నారు. గతంలో ప్రకటించినట్లు ఈసారి ఎన్నికల్లో 40 శాతం సీట్లు యువతకు కేటాయిస్తామని చంద్రబాబునాయుడు ప్రకటించారు. పనిచేసే వాళ్లకే పదవులు వచ్చేలా మెకానిజం తీసుకువస్తున్నట్లు చెప్పారు. కార్యకర్తలు అక్రమ కేసుల్లో జైలుకు వెళ్తే నేతలు దీటుగా స్పందించి వారికి అండగా నిలవాలని చంద్రబాబు నాయుడు ఇన్ చార్జిలకు విజ్ఞప్తిచేశారు.

## టిడిపి వచ్చాక ఎవ్వరినీ వదలం!

**ఇళ్లలో నుంచి బయటకొస్తే కేసులు పెడుతున్నారు!**

**చంద్రబాబు నాయుడు ఆగ్రహం**


అమరావతి: రాష్ట్రంలో ఇంట్లోంచి టిడిపి నేతలు బయటకు వస్తే కేసులు పెడుతున్నారు. జగన్‌కు నిద్రలో కూడా టిడిపి నేతలే గుర్తుకు వస్తున్నారని చంద్రబాబు నాయుడు ఎద్దేవా చేశారు. విస్తృత స్థాయి సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ పోలీసులు లేకుండా వైసిపి వాళ్లు వస్తే... ఒక్క నిమిషంలో వారి పని తేలిపోతుంది. ఇది మన సవాల్. నేతలు తమ సౌకర్యం కోసం ఇంట్లో పడుకుంటే...ఎన్నికల అనంతరం కూడా ఇంట్లో ఉండాల్సి వస్తుంది. కేసులు, దాడులపై న్యాయ పరంగా, రాజకీయంగా పోరాడుతాం. ఎవరినీ వదలం. ఇప్పటికీ నాపై కేసులు పెట్టేందుకు వెతుకుతున్నారు. మన పేరు చెప్పమని కేసులు పెట్టి బాధితులను ఒత్తిడి చేస్తున్నారు. జగన్ అక్రమాలకు అన్ని సాక్ష్యాలు ఉన్నాయి. అవినీతి బురద మనకూ అంటించే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికలకు 18 నెలల సమయం ఉంది. జగన్ ఇంకా ముందు ఎన్నికలకు వెళితే రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోతుంది. రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే రాష్ట్ర పునర్నిర్మాణం సాధ్యం. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మేధావులు, ఉద్యోగులంతా కలిసి రావాలని చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు.

## ఎన్నికలకు ఎంతో సమయంలేదు... పోరాటానికి సిద్ధంకండి!

**ముగింపు సందర్భంగా చంద్రబాబు నాయుడు**

అమరావతి: నేతలు పక్కా కార్యాచరణతో పని చేయాలి, ఎన్నికలకు ఎక్కువ సమయం లేదు, పోరాటానికి సిద్ధం కావాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. టిడిపి రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం ముగింపు సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ వైసిపిపాలనలో రాష్ట్రం ఎలా దివాళా తీసిందో ప్రజలకు వివరించాలన్నారు. పార్టీలో మాటలు ఎంతముఖ్యమో చేతలుఅంతే ముఖ్యం, ఇక్కడ మాటలుచెప్పి బయటకువెళ్లి పని చెయ్యకుండా ఉంటే కుదరదని తేల్చి చెప్పారు. నేను జిల్లా పర్యటనలు చేస్తున్నా.., ఇంచార్జ్‌లకు సమయం ఇస్తున్నా. ఇప్పటికైనా కార్యకర్తలను కలుపుకొని ప్రజల్లో మమేకమై పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం 95శాతం హామీలునెరవేర్చడం కాదు, 95 శాతం రాష్ట్రాన్ని లూటీ చేసిందని దుయ్యబట్టారు. టిడిపి వచ్చి ఉంటే నేడు పెన్షన్ మూడువేలు ఇచ్చే వాళ్లం. పెన్షన్‌పై వైసిపి హామీ ఏమయ్యిందని ప్రశ్నించారు. అన్న క్యాంటీన్లు మూసివేశారు. ఎవరు అన్నం పెడుతుంటే దాడులుచేస్తున్నారని అంటూ ఎన్ని యుద్ధాలు వచ్చినా అన్నా క్యాంటీన్లు కొనసాగించే తీరుతామని అన్నారు. రైతుకు దక్కాల్సిన అన్ని సబ్సిడీలు పోయాయి. సంపద సృష్టించి సంక్షేమం చేసిన పార్టీ టిడిపి. ఆర్థిక అసమానతలు తగ్గించడం టిడిపి సిద్ధాంతం.. సంక్షేమం అనేది మొదలు పెట్టిందే టిడిపి అని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.

# అధినేత దిశా నిర్దేశం



# జాతీయం
NATIONAL NEWS

ఫళనిస్వామికి అనుకూలంగా

## మద్రాసు హైకోర్టు తీర్పు

### సుప్రీంను ఆశ్రయించనున్న ఓపిఎస్



చెన్నయ్: పార్టీ నాయకత్వ వివాదంపై ఇ.పళనిస్వామి అప్పీల్‌ను అనుమతించి మద్రాసు హైకోర్టు... ఓ.పన్నీర్‌సెల్వంకు అనుకూలంగా గతంలో ఇచ్చిన ఉత్తర్వులను పక్కన పెట్టింది.

జూలైలో పార్టీ తాత్కాలిక చీఫ్‌గా తన ఎన్నికను సమర్థిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు 'చారిత్రకమైనది' అని పళనిస్వామి అభివర్ణించారు. అయితే హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేస్తామని ప్రత్యర్థి నేత ఓ.పన్నీర్‌సెల్వం తెలిపారు. కోర్టు తీర్పు వెలువడగానే, అన్నాడీఎంకే కార్యకర్తలు టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచి, పళనిస్వామి నివాసానికి చేరుకుని ఆయనకు స్వాగతం పలికారు. ప్రజలు, పార్టీ కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా ఏఐఏడీఎంకే పూర్తి హృదయంతో పనిచేయడానికి కోర్టు కేసులు అడ్డంకిగా మారాయని పళనిస్వామి పేర్కొన్నారు. మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పును నేను సంతోషంగా స్వాగతిస్తున్నాను' అని ఇపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. తన న్యాయ పోరాటంలో తనకు అండగా నిలిచిన పార్టీ కార్యకర్తలు, కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఇదిలావుండగా పన్నీర్‌సెల్వం విలేకరులతో మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని చెప్పారు. న్యాయమూర్తులు ఎం దురైస్వామి, సుందర్ మోహన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ సింగిల్ జడ్జి ఉత్తర్వులను పక్కన పెట్టింది. జూలై 11న అన్నాడీఎంకే జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని రద్దు చేసింది. జూలైలో జరిగిన సమావేశంలో ప్రతిపక్ష నేత ఈపీఎస్‌ను పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా అత్యున్నత పదవికి ఎన్నుకున్నారు. దీంతో పన్నీర్‌సెల్వం పార్టీని వీడారు. తాజా కోర్టు ఉత్తర్వుతో పళనిస్వామి ఏఐఏడీఎంకే ఏకైక, అత్యున్నత నాయకుడిగా బలపడినట్లయింది.

# చౌకబియ్యం సబ్సిడీలో

# ఎవరి వాటా ఎంత?

## కలెక్టర్‌ను ప్రశ్నించిన ఆర్థికమంత్రి నిర్మల

## సమాధానం చెప్పలేక నీళ్లు నమిలిన ఐఏఎస్



హైదరాబాద్: చౌకధరల దుకాణాల ద్వారా సరఫరా చేస్తున్న బియ్యంలో కేంద్రం, రాష్ట్ర వాటాలు ఎంత అన్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రశ్నకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సమాధానం చెప్పలేక నీళ్లునమిలారు.

బీజేపీ 'లోక్‌సభ ప్రవాస్ యోజన'లో భాగంగా జహీరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలకు శుక్రవారం హాజరైన నిర్మలా సీతారామన్ బీర్కూర్‌లోని షాపులో ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రం ఎందుకు లేదని కలెక్టర్ జితేష్ పాటిల్‌ను ప్రశ్నించారు. సబ్సిడీ బియ్యంలో లబ్ధిదారులకు రాష్ట్రంలో ? 1కి విక్రయిస్తున్నారు. "బహిరంగ మార్కెట్‌లో ? 35కి విక్రయించే బియ్యాన్ని ఇక్కడ? 1కి ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత భరిస్తోంది?" అని కలెక్టర్‌ని ఆమె ప్రశ్నించారు.

లాజిస్టిక్స్, స్టోరేజీతో సహా అన్ని ఖర్చులను ఎఫ్‌సీఐ షాపుల్లో కేంద్రమే భరిస్తోందని, ఆ ఉచిత బియ్యం ప్రజలకు చేరుతోందా లేదా అనే సమాధానం రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నామని ఆమె చెప్పారు. చౌకధరల దుకాణాల ద్వారా సరఫరా చేసే బియ్యంలో కేంద్రం? 30 భరిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ? 4 ఇస్తుందని, అయితే లబ్ధిదారుల నుండి రూపాయి వసూలు చేస్తున్నారని చెప్పారు.

మార్చి-ఏప్రిల్ 2020 నుండి రాష్ట్ర ప్రభుత్వం, లబ్ధిదారులు ఏమీ భరించాల్సిన అవసరం లేకుండా కేంద్రం ? 30-రూ 35 ధరతో బియ్యాన్ని ఉచితంగా అందజేస్తోందని ఆమె తెలిపారు. నిర్మల ప్రశ్నకు అధికారి సమాధానం చెప్పలేకపోవడంతో వివరాలు తెలుసుకొని 30 నిమిషాల్లో సమాధానం చెప్పాలని కేంద్ర మంత్రి కోరారు.

తెలంగాణలోని సరసమైన ధరల దుకాణాల్లో ప్రధాని చిత్రాలను కూడా పెట్టాలని గతంలో చెప్పినా అనుమతించలేదని ఆమె ఆరోపించారు. ఫోటోలు పెట్టేందుకు ముందుకు వచ్చిన బీజేపీ కార్యకర్తలను కూడా అనుమతించలేదని ఆమె పేర్కొన్నారు. ఈరోజు నే చెబుతున్నాను..మా వాళ్లు వచ్చి ఇక్కడ ప్రధాన మంత్రి బ్యానర్‌ను వేస్తారు.. దాన్ని తొలగించకుండా.. చింపివేయబోమని జిల్లా పాలనాధికారిగా మీరు హామీ ఇవ్వాలని ఆమె కలెక్టర్‌ను హెచ్చరించారు. బ్యానర్ లేకపోతే మళ్లీ ఇక్కడికి వస్తా" అని చెప్పింది.

కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద ఉచితంగా ఇచ్చే 5 కిలోల ఆహార ధాన్యాల మొత్తం ఖర్చును మోడీ ప్రభుత్వమే భరిస్తోందని కేంద్ర మంత్రి చెప్పారు. %ఎన్‌ఎఫ్‌ఎస్‌ఏ% కింద, ఆహార ధాన్యాల ధరలో 80% కంటే ఎక్కువ మోడీ ప్రభుత్వం భరిస్తుంది. రేషన్ షాపుల్లో పిఎం మోడీ పోస్టర్/బ్యానర్ ప్రదర్శించడానికి ఏదైనా అభ్యంతరం ఉందా? అని నిర్మల కార్యాలయం ట్వీట్ చేసింది.

అంతకుముందు ఆర్థిక మంత్రి బాన్సువాడకు వెళ్లే సమయంలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు నిరసనకు ప్రయత్నించారు. పోలీసులు రంగప్రవేశం చేసి గుంపును చెదరగొట్టారు.

# జగన్మోహన్‌రెడ్డి అవినీతి, అసమర్థత వల్లే రాష్ట్రంలో అంధకారం

• చిలకలూరిపేట బాదుడే బాదుడులో పాల్గొన్న ప్రత్తిపాటి




చిలకలూరిపేట: జగన్మోహన్‌రెడ్డి అవినీతి, అసమర్థత వల్లే రాష్ట్రంలో అంధకారం నెలకొందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. యడ్లపాడు మండలం, సందెపూడి గ్రామంలో గ్రామ సర్పంచ్ మద్దిరెడ్డి శివరామకృష్ణ గ్రామ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యడ్లపాడు మండల అధ్యక్షులు ముద్దన నాగేశ్వరావు అధ్యక్షత వహించడం జరిగింది. అధికార వైసీపీ ప్రజా వ్యతిరేక పాలన గురించి, టీడీపీ శ్రేణులు ఇంటింటికి తిరిగి పెరిగిన ధరల కరపత్రాలు పంపిణీ చేసి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొనడం జరిగింది. ఇంతటి అసమర్థ పాలన అందిస్తారని అవగాహన లేక పొరపాటుగా, గత ఎన్నికలలో వైసీపీ కి ఓట్లు వేశామని అటువంటి తప్పు మరోమారు చేయబోమని ఈ సందర్భంగా పలువురు ప్రత్తిపాటి వద్ద ప్రస్తావించారు. వైకాపా పాలనలో దళితులపై.. దాడులు, వేధింపులు, అత్యాచారాలు ఎన్నో చోటుచేసుకుంటున్నాయని ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు భూముల ధరలు ఎంత ఉన్నాయో? అవే భూముల ధరలు నేడు ఎంతున్నాయో ఆలోచించుకోవాలన్నారు. నాడు భూముల ధర లక్ష రూపాయలు ఉండే నేడు అవే భూముల ధరలు పాతికవేల రూపాయలు కూడా లేకపోవడం శోచనీయమన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, మద్యం ఎరువుల ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయి పేదవాడికి పెనుభారంగా మారిందన్నారు.

**చిలకలూరిపేట నియోజకవర్గంలో ఏ పని కావాలన్నా అక్కడున్న మంత్రికి కప్పం కట్టాల్సిందే: లేకపోతే పని కాదు: ప్రత్తిపాటి**

చిలకలూరిపేట నియోజకవర్గంలో ఏపని కావాలన్నా ఇక్కడ ఉన్న మంత్రికి కప్పం కట్టిందేనని, లేదంటే ఆ పని కాదని ఆయన వ్యాఖ్యానించారు. ఇతర రాష్ట్రాల నుంచి లారీలలో నాసిరకం మద్యం తీసుకువచ్చి కొన్ని కోట్ల రూపాయలు అక్రమంగా గడించారని అన్నారు. ఈ నియోజకవర్గంలో ఇసుక దొరకదు ఒకవేళ ఇసుక కావాలన్నా మంత్రికి కప్పం కట్టాల్సిందే. ఏ పని కావాలన్నా, ఏ పని జరగాలన్న మంత్రికి ముడుపులు సమర్పించుకోనిది పనులు కావు. చిలకలూరిపేట నియోజకవర్గానికి నేను తీసుకువచ్చిన బైపాస్ రోడ్‌లో కూడా విచ్చలవిడి అవినీతి చేశారు. చివరకు మంత్రిని కలవడానికి అపాయింట్మెంట్ కావాలంటే 50 వేల రూపాయలు చెల్లిస్తేనే అపాయింట్మెంట్ దొరికేది. ఆనాడు చంద్రబాబునాయుడు అందరికీ పాదాభివందనం చేసి మరీ చెప్పారు తప్పు చేయొద్దు తప్పు చేశారంటే ఈ రాష్ట్రం నాశనం అయిపోతుందని అయినా ఎవరు ఆయన మాట వినలేదు. ఒక్కసారి చూద్దామని ఓటేశారు. ఇప్పుడు ఆ ఫ్యాన్‌కు ఓటు వేసిన వాళ్లే బాధపడుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎంపీటీసీ పోలావతి, పుల్లగూర రత్తయ్య, మానం సాంబశివరావు, గడేటుని పెద్దబ్బాయి, రవిబాబు పిచ్చయ్య, శివరామ ప్రసాద్ గడేటుని, అల్లగడ్డ సత్యనారాయణ, వంకాయలపాటి సాంబశివరావు, పొంగులూరి రత్తయ్య, కట్టా సాంబశివరావు, కట్టా హనుమంతరావు, గుర్రం రాజా, ముప్పాళ్ల శ్రీనివాసరావు కామినేని రాములు, సాంబశివరావు, మరియు రాష్ట్ర, జిల్లా నాయకులు, ముఖ్య నాయకులు, పార్టీ నాయకులు, గ్రామ మహిళలు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎదుటివారిని బాధపెట్టడమే జగన్ నైజం

• శాసనసభ్యులు గద్దెరామ్మోహన్‌రావు



విజయవాడ: పేదలకు అన్నం పెట్టాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబు నాయుడు కుప్పంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే దానిపై వైసీపీ మూకలు దాడి చేయడం దారుణమని విజయవాడ తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు మండిపడ్డారు. శుక్రవారం ఉదయం కామినేని నగరంలోని ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని శాసనసభ్యులు గద్దె ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 300 మందికి అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి వై.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గద్దెరామ్మోహన్‌రావు మాట్లాడుతూ... అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ కోరటం లేదని, ప్రజలే కోరుతున్నారన్న విషయాన్ని జగన్ గుర్తించాలన్నారు. కొంత మంది పేదలు తాము పనుల కోసం వచ్చామని అన్నా క్యాంటీన్ ద్వారా తాము భోజనం చేసి ఆ డబ్బులను తమ అవసరాలకు ఉపయోగించుకోవడం జరుగుతుందంటున్నారు. పేదల కడుపుకొడుతున్న జగన్‌కు వారి శాపం తగులుతుందన్నారు. తూర్పు నియోజకవర్గం 3వ డివిజన్‌కు చెందిన ఉపాధి మార్గాలు లేక, కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న అల్లమళ్ల రాఘవమ్మకు రూ.25 వేల విలువ చేసే టిఫిన్ బండి, ముక్కల సునీతకు రూ.15 వేల విలువ చేసే తోపుడు బండి, గుండె పాల్వాకి రూ .7 వేల విలువ చేసే కుట్టు మిషన్‌ను తన సొంత నిధులతో రామ్మోహన్‌రావు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, పొట్లూరి సాయిబాబు, చెన్నుపాటి ఉషారాణి, గంజి ఏసుబాబు, పఠాన్ హయాత్ ఖాన్, చలసాని వాసు, వల్లపాటి గోపాలకృష్ణ, బత్తుల దుర్గారావు, కాయిన సత్యనారాయణ, పేరేపి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే మెస్‌చార్జీలు పెంచాలి

• విజయవాడలో డిగ్రీ విద్యార్థుల వసతి గృహాలను పరిశీలించిన టీఎన్ఎస్ఎఫ్ నేతలు



విజయవాడ: విజయవాడ నగరం సెంట్రల్ నియోజకవర్గంలో పాయకాపురం సాంఘిక సంక్షేమ డిగ్రీ విద్యార్థుల వసతి గృహాన్ని టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి యాదవ్ మాట్లాడుతూ నాడు 2018లో చంద్రబాబు ఇచ్చిన 45 రూపాయలు మెస్ చార్జీలే ఇప్పటికి వైసీపీ ప్రభుత్వం పిల్లలకి ఇవ్వడం దారుణమని అన్నారు. 2018 ఇప్పటికీ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే కేవలం 45 రూపాయలకి ఒక రోజుకు విద్యార్థులకు ఏం తిండి లభిస్తుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు? తక్షణమే మెస్ చార్జీలు పెంచాలని విద్యార్థులకు సన్న బియ్యం సరఫరా చేయాలని హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి హాస్టల్లోనే బృందం బస చేసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, సెంట్రల్ నియోజకవర్గం అధ్యక్షులు మనోజ్ కుమార్ పార్లమెంట్ కమిటీ నాయకులు నరేంద్ర చౌదరి, శ్రీకాంత్ పార్థ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం గేట్లు తెంచుతోంది!

**2019 ఆగస్టు**
- ప్రకాశం బ్యారేజీ గేటు మూయలేకపోయారు

**2021 ఆగస్టు**
- పులిచింతల ప్రాజెక్టు గేటు విరిగిపోయింది










**2021 నవంబర్**
- అన్నమయ్య ప్రాజెక్టు మట్టికట్ట తెగి, 33 మందిని బలిగొంది



**2022 ఆగస్టు**
- గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటు లిపేరుకొచ్చింది.

**చేతకాక పోతే దిగిపోండి**